



# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు
- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com
9440662699

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 224, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 ఆదివారం, 28-01-2024

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015




విజయవాడ. రాజ్ భవన్ లో గవర్నర్ జస్టిస్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఎట్ హెూమ్ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి వైయస్. జగన్, వైయస్. భారతి దంపతులు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ దంపతులు, ఇతర న్యాయమూర్తులు, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరు

## మిగులు బడ్జెట్ను ఆమోదిస్తూ తీర్మానం-చైర్పర్సన్ ఉప్పాల హారిక




- మిగులు బడ్జెట్ను ఆమోదిస్తూ తీర్మానం-చైర్పర్సన్ ఉప్పాల హారిక

- వచ్చే 2024 25 సంవత్సరానికి రూ.226.32 కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ను ఆమోదిస్తూ తీర్మానం చేశామని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక పేర్కొన్నారు

శనివారం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో జడ్పీ చైర్ పర్సన్ వుప్పాల హారిక ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం కృష్ణాజిల్లా కలెక్టర్ పి రాజబాబు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తో కలిసి నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం జడ్పీ చైర్ పర్సన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో జిల్లాను ప్రగతి పథంలో అగ్ర భాగాన నిలిపేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలు అంశాలపై అధికారులు సానుకూలంగా స్పందించి వివరాలు అందించారన్నారు.

ప్రతి ఒక్క అంశం పైన జడ్పిటిసి ఎంపీపీ సభ్యులు కూలంకషంగా చర్చించారన్నారు. గత సమావేశంలో లేవనెత్తిన అంశాల పైన కూడా తీసుకున్న చర్యల నివేదికను అందజేయడం జరిగిందన్నారు.

జిల్లా ప్రజా పరిషత్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగము, గ్రామీణ నీటి సరఫరా విభాగములతో కలిపి 2024 25 సవరణ బడ్జెట్ అంచనా ప్రారంభ నిలువ రు.211.99,99,440 లు కాగా ఆదాయం అంచనా రు.957,36,88,573లు కాగా ఖర్చు అంచనా రు.9,43,04,90,529 లు కాగా ముగింపు నిలువ రు.226,31, 97,484 లుగా అంచనా వేశామన్నారు. అలాగే 2023 24 సవరణ బడ్జెట్ అంచనా ప్రారంభ నిలువ రు.201,93,09,486లు కాగా, ఆదాయపు అంచనా రు.842,04,41,196 లు కాగా ఖర్చు అంచనా రు.831,97,51,242 లు కాగా ముగింపు నిలువ రు.211,99,99,440లుగా అంచనా వేసి సభ ఆమోదించిందన్నారు.

అలాగే 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా 2023 24 సంవత్సరంలో విడుదలైన అంచనాల మొత్తం 40 కోట్ల రూపాయలకు గాను రు.37.80,44,589లు వ్యయం చేశామన్నారు.2024 25 సంవత్సరంలో విడుదలైన అంచనాల మొత్తము 45 కోట్ల రూపాయల గాను వ్యయం అంచనా 45 కోట్ల రూపాయలను ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించాలనే లక్ష్యంతో 18 లక్షల రూపాయల వ్యయంతో స్టడీ మెటీరియల్ అందజేశామన్నారు. అలాగే పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక ట్యూషన్లు నిర్వహించే సమయంలో వారికి 13 లక్షల రూపాయలు తో స్నాక్స్ సౌకర్యం కల్పించామన్నారు. కొందరు ఉద్యోగులు అనారోగ్యంతో మృతి చెందగా 44 మంది వారి వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటకు జడ్పిటిసిలు ఎంపీపీలు తమ వంతు సహకారం అందించాలన్నారు.

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందన్నారు. రైతులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే సంబంధిత రైతు భరోసా కేంద్రాల ద్వారా సమీపంలో ఉన్న మిల్లులకు కేటాయించడం జరుగుతుందన్నారు. జిల్లాలో గోనె సంచులకు ఏలాంటి కొరత లేదని 40వేల సంచులను ఆర్.బి.కెలలో సిద్ధంగా అందుబాటులో ఉంచామన్నారు. ఆర్ బికేలలో ఉన్న ప్రమాణాల అనుసరించి ధాన్యం ధరలు నిర్ణయించడం జరుగుతుందని, ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే బయట ఎక్కువ ధర లభిస్తుంటే బయటనే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవచ్చున్నారు.

అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ అవనిగడ్డ జాతీయ రహదారి పక్కన మురికి నీటి కాలువ పూడి పోయిందని దాని బాగు చేయించాలన్నారు. మోపిదేవి పాత కరకట్ట పక్కన నివసిస్తున్న వారికి పొసెషన్ ధ్రువీకరణ పత్రాలు లేదా పట్టాలు ఇవ్వాలని కోరారు.

ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్ పర్సన్ సూచించారు. ఈ సమావేశంలో కృష్ణాజిల్లా సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, కృష్ణ ఎన్టీఆర్ ఏలూరు జిల్లాల కు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

# "ఓటుకు సాటి లేదు నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను"




- గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలచిన రాష్ట్ర ఎన్నికల సంఘం శకటం
- త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంచే లక్ష్యంతో శకట ప్రదర్శన
- 2019 తదుపరి మళ్లీ 2024 గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చోటు దక్కించుకున్న ఎన్నికల విభాగపు శకటం

అమరావతి: రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంచాలనే లక్ష్యంతో "ఓటుకు సాటి లేదు నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను" అనే నినాదంతో ప్రదర్శింపబడిన రాష్ట్ర ఎన్నికల సంఘం యొక్క శకటం రాష్ట్ర స్థాయి గతతంత్ర్య దినోత్సవ వేడుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాష్ట్ర స్థాయిలో 75 వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఎంతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పలు శాఖలకు చెందిన శకటాల ప్రదర్శనలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం శకటాన్ని కూడా ప్రదర్శించారు. రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 2019 తదుపరి మళ్లీ 2024 గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎన్నికల విభాగపు శకటానికి చోటు దక్కింది. భారత దేశంలో అతి పెద్ద ప్రజాస్వామ్య వేడుక త్వరలో జరుగబోతుంది, ఓటు వేయడం మీ హక్కు, ఓటుకు సాటి లేదు నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే తదితర నినాదాలతో పాటు స్వీప్-2024 (SVEEP - Systematic Voters Education & Electoral Participation) కార్యక్రమాలను వివరిస్తూ భారత ఎన్నికల సంఘం లోగో, పోలింగ్ స్టేషన్, ఇ.వి.ఎం. రెప్లికాలను ప్రదర్శిస్తూ సాగిన ఎన్నికల విభాగపు శకటం ప్రజాస్వామ్య వ్యవస్థలో అవగాహనతో కూడిన ఓటు హక్కు వినియోగం రాష్ట్రాభివృద్ధి గమనాన్ని, ఉజ్వల భవిష్యత్తును నిర్ధేశిస్తుందని రాష్ట్ర ప్రజలకు చాటి చెప్పింది.

Whatsapp news @ 9440662699

## బాపు మ్యూజియంలో లేజర్ షో మరియు సౌండ్ అండ్ లైట్ షో ప్రారంభం

- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన మ్యూజియంగా బాపూ పురావస్తు ప్రదర్శనశాల
- సందర్శకులకు వారసత్వ విజ్ఞానం, చారిత్రక అంశాలను వివరించడమే లక్ష్యం
- పర్యాటకులను ఆకర్షించేలా అంబేద్కర్ స్మృతివనం, బాపు మ్యూజియం, భవానీ ఐలాండ్..
- గతంలో ఎప్పుడూ లేనివిధంగా అభివృద్ధి రాష్ట్రంలో కనిపిస్తోంది
- పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడలు మరియు పురావస్తు
- ప్రదర్శన శాలల శాఖామాత్యులు శ్రీమతి. ఆర్.కె. రోజా



**రాజధాని వార్తలు,విజయవాడ:** దేశంలోనే గొప్ప వారసత్వ నిలయంగా ఆంధ్రప్రదేశ్ విరాజిల్లుతోందని.. ఇందుకు విజయవాడలోని బాపు మ్యూజియమే నిదర్శనమే పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడలు మరియు పురావస్తు ప్రదర్శన శాలల శాఖామాత్యులు శ్రీమతి. ఆర్.కె. రోజా అన్నారు. రాష్ట్ర పురావస్తు, ప్రదర్శనశాలల శాఖ ఆధ్వర్యంలో శ్రీ పింగళి వెంకయ్య గ్యాలరీ (విక్టోరియా హాల్), బాపు మ్యూజియం నందు లేజర్ షో మరియు సౌండ్ లైట్ షో ను మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్.కె.రోజా మాట్లాడుతూ.. చరిత్ర గొప్పతనాన్ని తెలుసుకోవాలంటే కచ్చితంగా బాపు మ్యూజియానికి రావాలని అన్నారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తోన్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి కనిపిస్తోందన్నారు. అత్యంత ప్రసిద్ధి చెందిన, పురాతనమైన బాపు మ్యూజియాన్ని జగనన్న ప్రభుత్వంలోనే అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి సంతరించుకుందన్నారు. బాపు మ్యూజియంలో లేజర్ షో మరియు సౌండ్ లైట్ షో ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.

ఈ లేజర్ షో మరియు సౌండ్ లైట్ షో ద్వారా చారిత్రక వారసత్వ సంపద, విజ్ఞాన కేంద్రంగా బాసిల్లుతున్న బాపు మ్యూజియం విశిష్టతను నగరవాసులు, పర్యాటకులు తెలుసుకోవాలన్నారు. ఘన చరిత్ర కలిగిన బాపు మ్యూజియంలో భావితరాలకు చాలా అవసరమైన గొప్ప చరిత్రను టెక్నాలజీ ఉపయోగించి నిక్షిప్తం చేయడం జరిగిందన్నారు. విజయవాడలో అంబేద్కర్ భారీ విగ్రహం, బాపు మ్యూజియం, భవాని ఐలాండ్ వంటి పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేశామని మంత్రి చెప్పారు.

ఈ సందర్భంగా ఎంపీ నాని మాట్లాడుతూ.. చారిత్రక వారసత్వ సంపదకు విజయవాడ కేంద్రమన్నారు. బాపు మ్యూజియంలో లేజర్ షో మరియు సౌండ్ లైట్ షో ను ప్రారంభించడం ఆనందంగా ఉందని.. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో పర్యాటకం మరింత అభివృద్ధి చెందుతోందని తెలిపారు.

అనంతరం బాపు మ్యూజియంలో ప్రాక్, చారిత్రక గ్యాలరీ, బుద్ధ జైన్ గ్యాలరీ, హిందూ శిల్పకళా గ్యాలరీ, ఆయుధాలు కవచాలు గ్యాలరీని రోజా పరిశీలించారు. అనంతరం మహాత్మాగాంధీ, పింగళి వెంకయ్య విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన లేజర్ షో మరియు సౌండ్ లైట్ షో ను మంత్రి వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని నాని, రాష్ట్ర ప్రదర్శనశాల శాఖ కమిషనర్ వాణి మోహన్, డిప్యూటీ డైరెక్టర్లు రామసుబ్బారెడ్డి, పి.సురేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎస్. వెంకట్రావు, కె. నరిసింహనాయుడు, ఇతర పురావస్తు ప్రదర్శనశాలల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

rajadhanivartalu.com

## అసెంబ్లీ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం

అమరావతి: 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం ముఖ్య అతిథిగా హాజరై ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన పిదప మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశమంతా 75వ గణతంత్ర దినోత్సవాలను జరుపుకుంటున్నశుభ దినాన ప్రజలందరికీ శు



భాకాంక్షలు తెలియజేశారు.రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకి ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ డా.పిపిపికె. రామాచార్యులు,ఉప కార్యదర్శులు సుబ్బరాజు,విజయరాజు,చీఫ్ మార్షల్ డి.ఏడుకొండల రెడ్డి,లీగల్ అడ్వయిజర్ ఎం.చంద్రశేఖర్, పలువురు అసెంబ్లీ అధికారులు,ఉద్యోగులు,ఎస్పిఎఫ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







93215 25907

# ఆయూబ్ ఖాన్ ను మచిలీపట్నం - పార్లమెంటు అభ్యర్థిగా...

● **ఆయూబ్ ఖాన్ ను మచిలీపట్నం (బందరు) పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించండి**

● **కృష్ణాజిల్లా మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడిగా ముస్లిం అభ్యర్థి అయూబ్ ఖాన్ ని ప్రకటించాలని ముస్లిం సంఘాలు కోరాయి.**

మచిలీపట్నం-పెడన : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం అభ్యర్థిగా పెడన నియోజవర్గం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయూబ్ ఖాన్ పేరుని ప్రతిపాదిస్తే చాలా సంతోషకరమన్నారు. అందరు కలిసి గెలిపించుకుంటామని వారు తెలిపారు. మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో ముస్లిం మైనార్టీలకు దాదాపు 4 లక్షల ఓట్లు ఉ న్నాయన్నారు. ఇక్కడి మచిలీపట్టణం ప్రాంతం నుంచి ఇప్పటివరకు ఏ ఒక్క ముస్లిం అభ్యర్థిని పార్లమెంటుకు పంపలేదని, ఏ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిననైనా ముస్లిం సోదరులు గతంలో సహకరించి గెలిపించారని వారన్నారు.

అదేవిధంగా అన్ని సామాజిక వర్గాలు అండగా నిలబడి ముస్లిం మైనార్టీ అభ్యర్థిని గెలిపించాలని ముస్లిం సంఘాలు ఆశిస్తున్నామన్నారు.

మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా అయూబ్ ఖాన్ పేరును అన్ని ముస్లిం మైనార్టీ సంఘాలు బలపరుస్తున్నాయన్నారు. కావున ఇతరులు కూడా ముస్లిం అభ్యర్థి అయూబ్ ఖాన్ కు అండగా ఉండాలని హృదయపూర్వకంగా మనవి చేస్తున్నామని ముస్లిం నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో షేక్ మౌలాలి, పఠాన్ కరీముల్లా ఖాన్, షేక్ బాబు, మౌలానా మహమ్మద్ జహీర్, ఉల్ ఖాదరి బక్షు గౌస్, ఆసిఫ్ తదితర ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మచిలీపట్టణం ప్రాంతం ప్రజా సేవలో అయూబ్ ఖాన్ అయన మాటల్లోనే...

● 1987 జూనియర్ కళాశాల సాధించటంలో ప్రముఖ పాత్ర పోషించటం

● 1990లో పెడన పట్టణంలో పర్యావరణ పథకం అమలు ద్వారా మంజూరైన మొదటి సిమెంట్ రోడ్డు వేయటంలో మాదాటి నర్సింహారెడ్డి, మున్సిపల్ మంత్రి పేర్నికృష్ణ మూర్తి గారితో కలిసి ప్రధాన పాత్ర పోషించిన అయూబ్ ఖాన్

● 1991లో 26-7-1994న విద్యుత్తు సబ్‌స్టేషన్‌ను అప్పటి మంత్రివర్యులు ధర్మాన ప్రసాద రావు ను ఆహ్వానించి ఎమ్మెల్యే ప్రేర్నికృష్ణ మూర్తి గారితో కలిసి సబ్‌స్టేషన్ ఏర్పాటుకు కీలక పాత్ర పోషించాను

● డ్రింకింగ్ వాటర్ - త్రాగు నీరూ సాధన కమిటీలో సభ్యునిగా ఉంటూ 1990లో ప్రభుత్వం ద్వారా డ్రింకింగ్ వాటర్ స్కిమ్ సాధించాము

● మే 9 1990లో తుఫాను సమయంలో కౌన్సిలర్ గా, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉంటూ తుఫాను వల్ల ప్రభావితమైన లోతట్టు ప్రాంతాల ప్రజలను షెల్టర్‌లకు తరలించి, ఆహార, వసతి ఇంకా వైద్య సదుపాయాలను అందించే కార్యక్రములో భాగ స్వామ్యం ద్వారా ప్రజలకు సేవ చేయటం

● కౌన్సిలర్‌గా నవంబర్ 15 1998లో పిహెచ్‌సి (పబ్లిక్ హెల్త్ సెంటర్) మంజూరు చేసి , ఇంకా అమలు పర్చటంలో కీలక పాత్ర పోషించిన అయూబ్ ఖాన్

● అప్పటి పురపాలక శాఖ మంత్రివర్యులు మాధవరెడ్డి, పార్లమెంటు సభ్యులు కావురు సాంబశివరావు, శాసన సభ్యులు అంబటి బ్రాహ్మణయ్య గారితో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ త్రాగునీరు పథకం అమలుకు DCC సభ్యునిగా మున్సిపల కౌన్సిలరుగా సహకరించటం

● బషీర్‌బాగ్ చౌక్‌లో ప్రజల తరుపున విద్యుత్ ఆందోళనలో పాల్గొన్నాను. అప్పుడు సెప్టెంబర్ 2000 లో తలకు గాయం కావడంతో MEDWIN ఆసుపత్రిలో చేరటం జరిగింది

● 2000లో ఏపీ అసెంబ్లీ ప్రతిపక్షనేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి అనేక ప్రజా సంబంధిత కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. అప్పుడు ప్రజా అందోళన కార్యక్రమంలో పాల్గొన్న అయూబ్ ఖాన్

● 2002లో కోస్తా జాతీయ రహదారి సాధన కమిటీ ప్రధాన కార్యదర్శిగా, మచిలీపట్నం పోర్టు సాధన కమిటీ కార్యదర్శిగా రిలే నిరహర దీక్షల కార్యక్రమాల లో ప్రధాన పోషించిన అయూబ్ ఖాన్

● 24-4-2005లో జిల్లా కాంగ్రెస్ ప్రధాన పదవి నిర్వహణ

● దివంగత ముఖ్యమంత్రివర్యులు శ్రీ డాక్టర్ వై.యస్.రాజశేఖర రెడ్డి గారీతో కలిసి నగారా బాటలో పాల్గొన్న అయూబ్ ఖాన్

● 2005లో మున్సిపల్ కౌన్సిలర్‌గా పోటీ చేసి 15వ వార్డుకు కౌన్సిలర్‌గా ఎన్నిక

● మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్‌గా ఎన్నిక

● ఎమ్మెల్యే పేర్నినాని తొ(బందర్) మచిలీపట్నం రోడ్-బంటుంల్లి రోడ్డు-గుడివాడ రోడ్డు నుంచి 100 అడుగుల బైపాస్ రోడ్డుకు ప్రతిపాదించడంతో ప్రభుత్వ మార్కెట్ విలువ ప్రకారం భూసేకరణచేయించి, సేకరించిన భూములకు సంబంధించిన రైతులతో సమావేశం నిర్వహించి ఈ రహదారిని %చీఎ%216 రోడ్డు అధికారులు నిర్మించేలా ప్రయత్నం





● 2007లో ఎమ్మెల్యే పేర్ని నానితో కలిసి రిజర్వాయర్ కోసం ప్రతిపాదన చేసి, ప్రజా అవసరాలు & పట్టణ కార్యకలాపాల అభివృద్ధి కోసం నీటి పనుల కోసం 3 రిజర్వాయర్లను మంజూరు చేయించే ప్రయత్నము చేశాను

● 2008లో మెట్ట రైతుల అవసరాలు కోరకు మార్కెట్ యార్డ్ నందు రైతు మార్కేట్ ఏర్పాటు నకు కీలక పాత్ర పోషించాను. మున్సిపాలిటీ కంపోస్ట్ యార్డు కూడా మంజూర కోరకు కృషి

● 2009లో ఐతవరం గ్రామం నందు వసంత నాగేశ్వరరావు(మాజీ హెూంమంత్రి) ఇంటిలో ఎమ్మెల్యే అభ్యర్థి కోసం చర్చ జరిగింది, అక్కడ నేను కూడా ఎమ్మెల్యే సీటు కోసం ప్రయత్నం

● జోగి రమేశ్ ని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించి శ్రీ డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ఆదేశాలు జారీ చేశారు. పెడన పట్టణ కార్యకలాపాలకు నాకు బాధ్యత అప్పగించిన దివంగత ముఖ్యమంత్రి శ్రీ డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి. నాకు రాజకీయ అవకాశాలు కల్పించి ప్రజలకు సేవచేసే హామీ ఇచ్చారు.

● 2009లో మున్సిపాలిటీ ఆదాయ అవసరాలను పూరించడం, 5-12-2009న 32.15 లక్షల IDSMT గ్రాంట్‌తో మహాత్మా గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేసి 23-09-2010న ప్రారంభించటంలో కీలక పాత్ర

● 29 నవంబర్ 2010న ఎంపీ వై.ఎస్. జగన్మోహన్గరెడ్డి గారు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి లోక్ సభ స్థానానికి రాజీనామా చేయడంతో నేను (అయూబ్ ఖాన్) ఫ్లోర్ లీడర్ కౌన్సిల్ పదవికి కాంగ్రెస్ కూడా రాజీనామా చేశాను.

● శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారీని అనుసరించి ఆయనకు మద్దతు ఇచ్చాను.

## 2010 నుండి నేను (అయూబ్ ఖాన్) పాల్గొన్నా కార్యక్రమ వివరాలు

● లక్ష్య దీక్ష:
రైతులు, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 2010 డిసెంబర్ 21 నుంచి డిసెంబర్ 23, 2010 వరకు విజయవాడలో జగన్ 48 గంటల దీక్ష చేపట్టారు.

● జలదీక్ష:
న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, కృష్ణా ట్రిబ్యునల్ తీర్పుకు నిరసనగా ఆయన న్యూఢిల్లీలో 24 గంటల దీక్ష చేపట్టారు.

● జన దీక్ష:
విశాఖపట్నంలో పెట్రోల్ ఛార్జీల పెంపునకు నిరసనగా జనవరి 22, 2011న ఒకరోజు దీక్ష

● హరిత యాత్ర:
రావులపాలెం నుంచి పోలవరం వరకు పోలవరం ప్రాజెక్టును తక్షణమే చేపట్టాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ 2011 ఫిబ్రవరి 7 నుంచి 2011 ఫిబ్రవరి 10 వరకు నాలుగు రోజుల పాటు హరిత యాత్రను చేపట్టారు.

● ఫీజు పోరు:
విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 18, 2011 ఫిబ్రవరి 24, 2011 నుంచి ఒక వారం ఫీజు పోరును జగన్ చేపట్టినప్పుడు నా మద్దతు ప్రకటించాను

● రైతు దీక్ష:
రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మే 15, 2011 నుంచి మే 17, 2011 వరకు మూడు రోజుల దీక్ష చేపట్టారు

● సాగు పోరు:
వ్యవసాయానికి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జగన్ 2011 జూన్ 13న చిత్తూరులో ఒకరోజు ధర్నా చేపట్టారు

● మహా ధర్నా:
రైతుల కోసం జగన్ 2011 అక్టోబర్ 1న విజయవాడలో ఒకరోజు మహా ధర్నా చేపట్టారు

● పోరు:
వ్యవసాయానికి విద్యుత్ కోతలకు వ్యతిరేకంగా జగన్ అక్టోబర్ 11, 2011న వైఎస్ఆర్ జిల్లాలో కరెంట్ పోరు చేపట్టారు

● ఫీజు పోరు: విద్యార్థులకు ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 2012 జనవరి 4న ఒంగోలు కలెక్టరేట్ వద్ద జగన్ ధర్నా చేపట్టారు

● రైతు దీక్ష:
రైతుల సమస్యల పరిష్కారం కోసం నిజామాబాద్‌లోని ఆర్మూర్‌లో జనవరి 10, 2012 నుంచి జనవరి 12, 2012 వరకు మూడు రోజుల దీక్ష చేపట్టారు

● బట్టల వ్యాపారుల కోసం ధర్నా:
నరసరావుపేటలో 2012 జనవరి 27న బట్టల వ్యాపారులపై వ్యాట్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ జగన్ ధర్నాలో పాల్గొన్నారు

● ఓ చేనేత దీక్ష:
అనంతపురం జిల్లా దర్మవరంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జగన్ 2012 ఫిబ్రవరి 12 నుంచి 2012 ఫిబ్రవరి 14 వరకు మూడు రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టారు

● విద్యుత్ ధర్నా:
విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా 2012 ఏప్రిల్ 3న పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో జగన్ ధర్నాలో పాల్గొన్నారు

● విభజనకు నిరసనగా:
రాష్ట్ర విభజనకు నిరసనగా జగన్ చంచల్‌గూడ సెంట్రల్ జైలులో 2013 ఆగస్టు 25 నుంచి 31 ఆగస్టు 2013 వరకు ఏడు రోజుల నిరాహార దీక్ష చేపట్టారు. దీంతో పోలీసులు ఆస్పత్రికి తరలించారు

● సమైఖ్యాంధ్ర దీక్ష:
రాష్ట్ర విభజనకు నిరసనగా జగన్ 2013 అక్టోబర్ 5 నుంచి అక్టోబర్ 9 వరకు లోటస్ పాండ్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు, దానిని పోలీసులు భగ్నం చేశారు

● చంద్రబాబు నాయుడు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ జగన్ డిసెంబర్ 5, 2014న విశాఖపట్నం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు

● రైతు దీక్ష:
రైతుల కోసం తణుకులో జనవరి 31, 2015 నుండి ఫిబ్రవరి 1, 2015 వరకు రెండు రోజుల దీక్ష చేపట్టారు

● ఓ సమర దీక్ష:
మంగళగిరిలో చంద్రబాబు నాయుడు మోసపూరిత స్వభావాన్ని ఎత్తిచూపుతూ జూన్ 3, 2015 నుండి జూన్ 4, 2015 వరకు రెండు రోజుల దీక్ష చేపట్టారు

● రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జగన్ 2015 ఆగస్టు 10న జంతర్ మంతర్ వద్ద ధర్నాకు దిగారు

● రాష్ట్ర రాజధాని నిర్మాణం కోసం రైతుల నుంచి బలవంతంగా భూములు సేకరించడాన్ని నిరసిస్తూ 2015 ఆగస్టు 26న %జ=ణూ% కార్యాలయం వద్ద దీక్ష చేపట్టారు

● టంగుటూరు పొగాకు బోర్డు కార్యాలయం వద్ద పొగాకు రైతులకు ఎంఆర్‌పి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 2015 సెప్టెంబర్ 30న ఓ రోజు ధర్నా చేపట్టారు

● ప్రత్యేక కేటగిరీ హెూదా కోసం నిరవధిక నిరాహార దీక్ష:
రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 2015 అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 13 వరకు నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు

● పోలీసులు దీక్షను భగ్నం చేశారు
ఎస్సీ ఎస్టీ డిమాండ్ చేస్తూ 2016 మే 10న కాకినాడ కలెక్టరేట్ వద్ద ఒకరోజు ధర్నా చేశారు

● కడప, కర్నూలు, గుంటూరులో ఓదారపు యాత్రలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అనుసరించాను

● శ్రీ వై యస్ జగన్మోహన్ రెడ్డి గారు చే పట్టిన ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నాను

● విద్యాభ్యాసం :
మచిలీపట్నం హిందూ కళాశాల - ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ, జూనియర్ కళాశాల శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఇంటర్

**- అయూబ్ ఖాన్ తో రాజధాని వార్తలు ప్రతినిధి ముఖాముఖి**

# శాంతి దూత మినిస్ట్రీస్ సైమన్ అవార్డ్ - లిటిల్ సిస్టర్స్ సంస్థ నిర్వాహకులకు...

**రాజధాని వార్తలు, మంగళగిరి:** ఆధ్యాత్మిక, సేవా రంగంలో ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రతీ ఏటా శాంతి దూత మినిస్ట్రీస్ వారు అందించే" సైమన్ అవార్డ్ - 2023" ను మంగళ వారం జాతీయ రహదారి ప్రక్కనే పెద కాకాని లో ఉన్న వృద్ధాశ్రమం నిర్వాహకులు లిటిల్ సిస్టర్స్ సంస్థ నిర్వాహకులకు అందించారు.. ఈ మేరకు వృద్ధాశ్రమం ఇంఛార్జి సిస్టర్ జుడిత్ అవార్డ్ ను అందుకున్నారు.



ఈ కార్యక్రమం లో మినిస్ట్రీస్ ట్రస్ట్ అధ్యక్షులు కే. రూఫస్,, ప్రముఖ సీరియల్ రైటర్ రవి కొలికపూడి,పాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు జోసెఫ్



కొదమల, కే కే రవి కుమార్, పీ. తిమోతి, బెల్లంకొండ శివాజీ రాజు, ట్రస్ట్ ప్రతినిధులు కే. కవిత, కే. మాధురి, జే. నయోమి నిశ్చల, తదితరులు పాల్గొన్నారు.. ఈ సంధర్భంగా అవార్డ్ గ్రహీత సిస్టర్ జుడిత్ మాట్లడుతూ ఈ సత్కారం తమకు మరింత బాధ్యత ను పెంచిందని అన్నారు... సమాజంలో వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు.

rajadhanivartalu.com

# అత్యుత్తమ సేవా ప్రశంసా పత్రమును అందుకున్న సయ్యద్ తాహెర్



▪ సామజిక సేవలో జిల్లా అత్యుత్తమ సేవా ప్రశంసా పత్రమును అందుకున్న సయ్యద్ తాహెర్

**రాజధాని వార్తలు, రేపల్లె:** రేపల్లెకు చెందిన అహ్మదీయ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వాహకులు సయ్యద్ తాహెర్ అహ్మద్ అత్యుత్తమ సేవా ప్రశంసా పత్రమును జిల్లా కేంద్రమైన బాపట్లలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా చేతుల మీదగా అందుకున్నారు. బాపట్ల జిల్లా లో నెహ్రూ యువ కేంద్ర, గుంటూరు మరియు స్థానిక ప్రభుత్వ యంత్రాంగము సహకారము తో యువతకు ఉచిత న్యాయ సేవా సదస్సులు, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సులు, హెల్త్ మరియు ఐ క్యాంప్స్ నిర్వహణ వంటి కార్యక్రమములలో సహకారం, నిరుపేద యువతకు విద్య, ఉపాధి శిక్షణ కార్యక్రమాలు అందించడం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించినందుకు అత్యుత్తమ సేవా ప్రశంసా పత్రమును అందుకున్నారు.

ఈ సందర్భంగా సయ్యద్ తాహెర్ అహ్మద్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అత్యుత్తమ సేవ ప్రశంసా పత్రాన్ని పొందడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అహమ్మదీయ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా తాము చేసే సేవా కార్యక్రమాలకు పెద్ద మనసుతో చేయూత నిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

rajadhanivartalu.com

BUY SELL CAPITAL
AMARAVATI LPS PLOTS
9440662699

# రా.. కదలిరా బహిరంగ సభ లో టీడీపీ అధినేత చంద్రబాబు



నెల్లూరు రూరల్ లో నిర్వహించిన "రా.. కదలిరా బహిరంగ సభ" లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు

జగన్ రెడ్డి ప్రజల బిడ్డ కాదు.. క్యాన్సర్ గడ్డ అలాంటి గడ్డకు ఆపరేషన్ చేయాలి

జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజలందరూ బాధితులే

జగన్ రెడ్డి అభిమన్యుడు కాదు, అర్జునుడు కాదు, భస్మాసురుడు

ఓట్లేసిన ప్రజల నెత్తిపైనే చేతులుపెట్టారు

అన్నా క్యాంటీన్లు తీసేసిన వ్యక్తి పేదల ప్రతినిధా?

వైకాపా ప్రభుత్వాన్ని దించేందుకు 5 కోట్ల మందీ స్టార్ క్యాంపెయినర్సే

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**

ఐదేళ్లలో రాష్ట్రం పూర్తిగా నష్టపోయింది

వైకాపా పాలనలో ఈ రాష్ట్రం పూర్తిగా నష్టపోయింది. ఐదేళ్లలో అందరూ బాధితులే. ప్రజలిచ్చిన అధికారాన్ని జగన్ రెడ్డి దుర్వినియోగం చేశారు. అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? జగన్ రెడ్డి పాలనలో ప్రజలందరూ బాధితులే. గల్లా జయదేవ్ లాంటి పారిశ్రామికవేత్తలు రాజకీయాలు విరమించుకునే పరిస్థితి. మాచర్ల నియోజకవర్గంలో పోలీసుల వేధింపులు భరించలేక దుర్గారావు అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. రాష్ట్రానికి నేనేం చేశానని అడుగుతున్ను. జగన్ రెడ్డి పుట్టకముందే నేను రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాను. ఆ విషయాన్ని ఎవరిని అడిగినా చెబుతారు. నేను వేసిన ఫౌండేషన్ పైనే అందరూ పాలించారు. ప్రజల జీవితాల్లో మేం మార్పు తీసుకువచ్చాం. నాకు మద్దతుగా 80 దేశాల్లో నివసిస్తున్నవారు ముక్తకంఠంతో చెప్పారు. విభజన తర్వాత అమరావతి, పోలవరం పూర్తికి కృషిచేశాం. అనేక పరిశ్రమలు తీసుకువచ్చాం. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత పరిశ్రమలను తరిమేశారు. జగన్ రెడ్డి పాలనలో నేను కూడా బాధితుడినే.

రాష్ట్రాన్ని నెం.1 స్థానంలో నిలబెట్టే బాధ్యత టీడీపీది

ఈ రాష్ట్రాన్ని, తెలుగువారిని ప్రపంచంలో నెం.1 స్థానంలో నిలబెట్టే బాధ్యత తీసుకుంటాం. పేదవారిని ఆర్థికంగా బలోపేతం చేసేలా చర్యలు తీసుకుంటాం. ఎన్టీఆర్ కూడా పేదవారి గురించి ఆలోచించారు. మీ అందరి బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. నేడు ఎక్కడ చూసినా విధ్వంసం, తుగ్లక్ విధానాలతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారు. అందుకే "రా కదలి రా" అని పిలుపునిచ్చాం. పిల్లల భవిష్యత్ కోసం, 5 కోట్ల ప్రజల కోసమే ఈ పిలుపునిచ్చాం. నాకోసం కాదు. జగన్ రెడ్డి 'సిద్ధం' అని మీటింగ్ పెట్టారు. మీరు సిద్ధమంటే టికెట్లిచ్చిన వైకాపా నేతలందరూ పారిపోతున్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం వైకాపా నాయకులకు కూడా "రా కదలి రా" అని పిలుపునిస్తున్నాం. వారికి బాధ్యత గుర్తుచేస్తున్నా.

జగన్ రెడ్డి పాలనలో చితికిపోయిన రైతులు

ఏ వర్గం ఆనందంగా లేదు. రైతులందరూ చితికిపోయారు. ధాన్యం కొనే పరిస్థితి లేదు. ధాన్యం కొనుగోళ్లలో కూడా కమీషన్లు. ఆక్వా రంగం కుదేలైంది. ఆక్వా రంగాన్ని బాగు చేసే బాధ్యత టీడీపీ-జనసేన తీసుకుంటుంది. లక్షా 50వేల రుణమాఫీ చేశాం. ఒకేసారి 50వేల మాఫీ చేసిన చరిత్ర టీడీపీది. జగన్ రెడ్డి రైతు భరోసా పేరుతోఇచ్చేది ఏడాదికి రూ.7,500 మాత్రమే. ఐదేళ్లలో రూ.37,500 మాత్రమే ఇస్తున్నారు. ఎక్కువ అప్పులున్న రైతు కుటుంబాల్లో ఏపీ ప్రథమస్థానంలో ఉంది. కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానం, రైతుల ఆత్మహత్యల్లో 3వ స్థానంలో రాష్ట్రాన్ని నిలిపారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఆక్వాకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ ఇస్తాం

జగన్ రెడ్డిది భస్మాసుర హస్తం

జగన్ రెడ్డి అభిమన్యుడు కాదు.. అర్జునుడు కాదు.. భస్మాసురిడివి. ఓట్లేసిన ప్రజల నెత్తిపైనే చేతులు పెట్టారు. జగన్ రెడ్డి చాలా పేదవాడంట? అన్నా క్యాంటీన్లు తీసేసిన వ్యక్తి పేదవారి ప్రతినిధా? చంద్రన్న కానుకలు, విదేశీ విద్య, రైతుల సబ్సీడీలు తీసేసిన వ్యక్తి జగన్ రెడ్డి. తనకు ఇల్లే లేదంటున్నారు. తాడేపల్లి, బెంగళూరు, పులివెందుల, హైదరాబాద్, రుషికొండలో రూ.500 కోట్ల ప్యాలెస్ లు కట్టుకోలేదా? జగన్ రెడ్డికి ప్యాలెస్ ఉంటే తప్ప పేదవారు గుర్తుకురారు. ఏటా జాబ్ కేలండర్, డీఎస్సీ అని హామీ ఇచ్చి మాట తప్పారు. వాలంటీర్లు, ఫిష్ మార్కెట్లో ఉద్యోగాలు ఇచ్చానని చెబుతున్నారు. దేశంలోనే ఎక్కువ నిరుద్యోగం ఉన్న రాష్ట్రం ఏపీ. టీడీపీ-జనసేన పాలనలో ప్రతి ఒక్కరికి ఉద్యోగం ఇస్తాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. డీఎస్సీ పెడతాం. ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం వచ్చే వరకు ప్రతి నెల రూ.3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. ఇంటింటికి మరుగుదొడ్లు, ఎల్ ఈడీ బల్బులు తీసుకువచ్చిన పార్టీ తెలుగుదేశం. నేడు గ్రామాల్లో అంధకారం నెలకొంది. సర్పంచ్ ల అధికారాలకు కోతపెట్టారు. మేం సర్పంచ్ లకు గౌరవమిస్తాం. సొంత బ్రాండ్లతో మద్యం తయారుచేసి ప్రజల రక్తం తాగుతున్నారు. నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. మద్యపాన నిషేధం ఏమైంది? 99 శాతం హామీల అమలు అంటూ అబద్ధాలు చెబుతున్నారు. 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచారు. దిశ చట్టమే లేకుండా గొప్పలు చెప్పుకుంటున్నారు.



జగన్ రెడ్డి ప్రజల బిడ్డ కాదు.. క్యాన్సర్ గడ్డ

బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జగన్ రెడ్డి చేసిందేమీ లేదు. టీడీపీ హయాంలో వారి ఆర్థికాభివృద్ధికి కృషిచేశాం. జగన్ రెడ్డి ప్రజల బిడ్డ కాదు.. క్యాన్సర్ గడ్డ. అలాంటి గడ్డకు ఆపరేషన్ చేయాలి. ప్రజలు ఫ్యాన్ రెక్కలు విరిచేస్తారు. రివర్స్ పాలనకు రివర్స్ గిఫ్ట్ ఇస్తారు. అక్రమాలను ప్రశ్నించిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పై వేధింపులకు పాల్పడ్డారు. పెట్రోల్ రేట్లు దేశంలోనే అధికంగా ఉన్నాయి. ఆటో నడిపే వ్యక్తి ఏడాదికి రూ.24వేలు పెట్రోల్ కోసం అదనంగా ఖర్చు చేసే పరిస్థితి. పది వేలు రిపేరు ఛార్జీలు. ఫైన్ ల పేరుతో వారిని వేధిస్తున్నారు. ఒక్కో ఆటో కార్మికుడిపై అదనంగా రూ.50వేలు భారం వేసి రూ.10వేలు ఇస్తున్నారు. పది లక్షల మంది ఉంటే 2.60 లక్షల మందికే ఇస్తున్నారు. దోచింది రూ.5వేలు, ఇచ్చింది రూ.260. గ్రీన్ ట్యాక్స్ పేరుతో దోచుకుంటున్నారు. ఇదంతా దోపిడీ కాదా? రవాణ రంగం కుదేలైంది. టీడీపీ పాలనలో క్లీనర్ లారీ ఓనరైతే.. జగన్ రెడ్డి పాలనలో ఓనరు క్లీనరయ్యాడు.

పట్టాదారు పాసు పుస్తకంపైనా జగన్ రెడ్డి బొమ్మ

ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చారు. పెండింగ్ బిల్లులతో పేదవారిని వంచిస్తున్నారు. మేం మహాప్రస్థానం పెడితే.. నేడు ద్విచక్ర వాహనాలపై మృతదేహాలను తరలించే పరిస్థితి. కాన్పుల కోసం డోలు కట్టుకుని వెళ్లే పరిస్థితి. టిడ్కో ఇళ్లను పూర్తిచేయకుండా వంచించారు. పట్టాదారు పాసు పుస్తకంపైనా జగన్ రెడ్డి బొమ్మ వేసుకుంటున్నారు. సర్వే రాళ్లపైనా వేసుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి పతనం ప్రారంభమైంది. దేవుడు కూడా కాపాడలేరు. అందుకే స్టార్ క్యాంపెయినర్స్ అంటున్నారు. జగన్ రెడ్డి పాలనలో బాధితులందరూ స్టార్ క్యాంపెయినర్సే. ఐదు కోట్ల ప్రజలు స్టార్ క్యాంపెయినర్స్ గా మారి జగన్ రెడ్డిని భూస్థాపితం చేస్తామని శపథం చేయాల్సిన అవసరం ఉంది.

అనిల్ కుమార్ యాదవ్ అవినీతిపరుడు.

కావలికి పట్టిన చెద ఒకతను ఉన్నాడు. అన్నింటికీ కమీషనే. నల్లపురెడ్డి కనిపించిన ప్రతిదాంట్లో దోచుకుంటున్నాడు. గోవా నుంచి, పాండిచ్చేరి నుంచి మద్యం తీసుకువచ్చి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఆత్మకూరులో పేరుకే విక్రమ్. మైనింగ్ డీల్స్ చేస్తున్నారు. నన్ను, పవన్ ను తిట్టలేదని కందుకూరు అతనికి టికెట్ లేదంటున్నాడు. బూతులు తిట్టేవారికి ఎమ్మెల్యే టికెట్లు ఇస్తున్నారు. ఎంత ఎక్కువ బూతులు తిడితే అంత పెద్ద టికెట్. ఇలాంటి వారు రాజకీయాలకు అనర్హులు.

## రెండు దశాబ్దాల క్రితం మీ ఆస్తులెంతే? , ఇప్పుడు ఎంత? పెద్దిరెడ్డి!

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

చిత్తూరు జిల్లా ఎస్పీ, కలెక్టర్ లకు పెద్దిరెడ్డిని కాదని వ్యవహరించే స్వేచ్ఛ ఉందా?

చిత్తూరు జిల్లాలోని పోలీసు స్టేషన్ లో కేసు రిజిష్టర్ అవ్వాలన్నా, రెవెన్యూ ఆఫీసులో పాస్ బుక్ రిలీజ్ అవ్వాలన్నా పెద్దిరెడ్డి అనుమతి తప్పనిసరి. రెండు దశాబ్దాల క్రితం మీ ఆస్తులెంతె?, ఇప్పుడు ఎంత? పెద్దిరెడ్డి! అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రశ్నించారు.

మంగళగిరి: 45 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన వ్యక్తి, ఎటువంటి అవినీతి మచ్చ ఎరుగని రాజకీయ నాయకుడు, ఈ రాష్ట్రానికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి, అనేక సంవత్సరాలు రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడిగా పనిచేసిన వ్యక్తి నారా చంద్రబాబునాయుడు గురించి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారు. చంద్రబాబు అవినీతిపరుడని విమర్శిస్తున్నారు. చంద్రబాబును విమర్శించే నైతిక హక్కు ఉందా అని మంత్రి రామచంద్రారెడ్డిని ప్రశ్నిస్తున్నాను.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699




## భారత మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ విభూషణ్ ఎం. వెంకయ్య నాయుడుగారికి ఫిలిం నగర్ కల్చరల్ క్లబ్ శుభాకాంక్షలు

భారత మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ ఎం. వెంకయ్య నాయుడు గారికి పద్మ విభూషణ్ వచ్చిన సందర్భంగా %ఖీచీజజ% ప్రెసిడెంట్ జి. ఆదిశేషగిరిరావు, వైస్ ప్రెసిడెంట్ టి. రంగారావు, సెక్రటరీ ముళ్ళపూడి మోహన్, జాయింట్ సెక్రెటరీ వి. వి. ఎస్. ఎస్. పెద్దిరాజు, ట్రెజరర్ బి. రాజశేఖర్ రెడ్డి మరియు కమిటీ మెంబర్స్ కాజా సూర్యనారాయణ, జే. బాలరాజు, ఏ. గోపాలరావు గార్లు వెంకయ్య నాయుడు గారిని కలిసి అభినందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఫిలిం నగర్ కల్చరల్ క్లబ్ ప్రెసిడెంట్ జి. ఆదిశేషగిరిరావు గారు మాట్లాడుతూ : గతంలో వెంకయ్య నాయుడు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే గా, ఎంపీ గా మరియు వివిధ శాఖల మంత్రి గా అలాగే మాజీ ఉపరాష్ట్రపతి గా ఎన్నో సేవలు అందించారు. వెంకయ్య నాయుడు గారు చెప్పే విషయాలు చాలా విలువైనవిగా ఉ ంటాయి. ఆయన మాటల్ని అందరూ స్ఫూర్తిగా తీసుకుంటారు. అలాంటి ఉన్నత వ్యక్తికి పద్మ విభూషణం రావడం చాలా ఆనందాన్ని కలిగిస్తోంది. అలాగే సినిమా ఇండస్ట్రీ కి కూడా ఎంతో సన్నిహితంగా ఉంటారు అని తెలియ చేశారు. ఫిలిం నగర్ కల్చరల్ క్లబ్ సెక్రటరీ మోహన్ ముళ్ళపూడి గారు మాట్లాడుతూ : ఈ రోజున వెంకయ్య నాయుడు గారి లాంటి ఉన్నత వ్యక్తికి పద్మ విభూషన్ రావడం అనేది చాలా ఆనందకరమైన విషయం.

తెలుగువారిగా ఉపరాష్ట్రపతి స్థానానికి ఎదిగిన వ్యక్తి. తెలుగు సంప్రదాయ కార్యక్రమాలాకు హాజరవుతూ ప్రోత్సహించడంలో ముందుంటారు. అలాంటి వ్యక్తికి భారతరత్న రావాలని నా అభిప్రాయం అని తెలియజేశారు. మాకు సమయాన్ని కేటాయించినందుకు వెంకయ్య నాయుడు గారికి ధన్యవాదాలు అన్నారు.







Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan